
కథ

# హయగ్రీవమూర్తి హౌసింగ్‌లోను

**- ఎమ్.వి.జె. భువనేశ్వరరావు**



పొట్టిగా... లావుగా... నల్లగా ఉండే హయగ్రీవ మూర్తి హేపీగా, తాపీగా వాలుకుర్చీలో చతికిలబడి రిలాక్స్‌డ్‌గా కాఫి త్రాగుతూ... సిగరెట్‌ను కాల్చి... దానిలోని పొగను కడుపునిండా నింపుతూ... కొద్ది కొద్దిగా అప్పుడప్పుడు... కాస్త బయటకు వదులు తూ... ఊహల్లో విహరించే వేళ....

ఎదురుగా ముసిముసి నవ్వులతో... ఏతెంచిన భార్యామణి సుబ్బలక్ష్మిని గమనించే స్థితిలో తలను పైకెత్తాడు. నాన్‌స్టాప్‌గా టీవీ యాంకర్‌లా ఇంకా నవ్వుతూనేఉంది సుబ్బలక్ష్మి....

ఆ నవ్వుకు అర్థం తెలీకపోయినా... ఎందుకో హయగ్రీవ మూర్తి ముఖం ఎర్రగా మారిపోయింది... పొగ గొంతులో బ్లాకయిపోయి దగ్గవలసి వచ్చింది. అయినా తమాయించుకొని "ఏంటి విషయం?" అని అడిగాడు....

"ఈ ఇన్విటేషన్ చూశారా?.. మా చెల్లివాళ్ళు హైద్రాబాద్‌లో పెద్దయిల్లు కట్టుకుని... గృహప్రవేశం కి పిలిచారు...."

"సరే వెళ్దాంలే..." తేలిగ్గా అన్నాడు.

"పది సంవత్సరాల క్రితమే మా అక్క యిల్లు కట్టుకుంది మాచెల్లి కూడా గృహప్రవేశం చేసేస్తోంది. అయినా మీకు ఏ ఫీలింగ్ కలగదా?...."

"ఎదుటివాళ్ళు డెవలప్ అయితే సంతోషించాలి గాని... ఫీలవుతుంటే ఎట్లా?... మీ అక్కాచెల్లెళ్ళు కాబట్టి యింకా ఎక్కువ హేపీ ఫీలవ్వాలి... సుబ్బు..."

"దున్నపోతు మీద వర్షం పడినట్లే ఉంటారు కొంతమంది... యింకా వెయిట్ చెయ్యడం నావల్ల కాదు. సంవత్సరంలోగా... మనకో క్రొత్తయిల్లు కట్టాల్సిందే..నేను సత్య నారాయణమూర్తి వ్రతం

ఘనంగా చెయ్యాల్సిందే...అలా జరగకపోతే.. విడాకులో..వీర స్వర్గమో... డిసైడ్ అయి పోవాల్సిందే..."

భార్యామణి గట్టి వార్నింగ్ యిచ్చేదాకా.... ఆగే టైపుకాదు... హయగ్రీవమూర్తి... కాక పోతే దాని ముందో పెద్దకథే ఉంది.... పెద్ద కథ అనే కన్నా... చిన్న చిన్న గొలుసు కథలు అంటే సబబుగా ఉంటుం దేమో!....

హయగ్రీవంకు అందరికన్నా ఓ స్టెప్ ముందుండటం అలవాటు... అందరూ రేపు ఏం ఆలోచిస్తారో... అది ఈరోజే ఆలోచించి చాలా ఎడ్వాన్స్‌డ్‌గా ఉండాలనేది అతని హాబీగా మారిపోయి... చాలా రోజులైంది.

ఉద్యోగంలో జాయినయిన మొదటి పదినెలల జీతంతోనే విశాఖపట్నం పెందుర్తి ఏరియాలో ఓ ప్లాటుకొన్నాడు... పెళ్ళికి ముందు చాలా గర్వంగా "నేను స్వంతంగా కొనుక్కొన్న సైటు" అని పెళ్ళి చూపుల్లోనూ... ఆ తర్వాత శోభనం రోజురాత్రి... కాలరెత్తి మరీ చెప్పాడు... ఆ 500 గజాల స్థలంలో బ్రహ్మాండమైన ఇల్లు కట్టుకుందామని సుబ్బలక్ష్మికి భరోసా కూడా యిచ్చేశాడు.... ముందా స్థలాన్ని చూడాలి అంది సుబ్బలక్ష్మి.... మంచి రోజున భార్యామణిని తోడ్కొని స్థలం చూడటానికి బయలుదేరాడు. సైటుకొన్న నాలుగు సంవత్సరాల తర్వాత వెళ్ళాడేమో... తన ప్లాటును గుర్తుపట్టలేక పోయాడు. 'ఇంతింతై వటుడింతై" అన్నట్లు హయగ్రీవం పేరున మారిన వెంటనే... దానిలో ఫౌండేషన్, పెద్దయిల్లు తయారయిపోయాయి.... కాకపోతే ఆ స్థలాన్ని పరాయి వ్యక్తి ఆక్రమించాడు... అంతటితో ఊరుకోకుండా రెండంతస్థుల బిల్డింగ్ కూడా కట్టేశాడు... అక్కడ నుండి అటే ఎమ్మార్వో ఆఫీస్‌కి వెళ్ళి ఫిర్యాదు చేశాడు. హయగ్రీవం!.... చివరికి తేలిందేమిటంటే... ఆ స్థలాలు బలహీన వర్గాల వారికి కేటాయించబడిన పని..చెప్పారు. మెల్లగా.... ఇది భర్తగా భార్య ముందు హయగ్రీవం తొలి సారిగా 'ఫూల్' అయిన సంఘటన.

ఈసారి పకడ్బందీగా అన్నీ ఆలోచించుకొని... ఓ 'సైటు' కొన్నాడు హయగ్రీవం.... సిటీకి దగ్గర్లో ఉంది... ఫర్‌ఫెక్ట్ చదరంలా ఉంది... ఉత్తర దిశన రోడ్డు... అదీ ప్రధానమైన రహదారి ప్రక్కనే!... భూమికి ముందూ వెనక అన్నీ చూసు కుని మరీ కొన్నాడు... యిక యిల్లు కట్టించటాన్కి "హౌసింగ్ లోన్" తీస్కోవటమే తరవాయి!... ఓ ఆదివారం ఉదయమే... గుబురు మీసాల్తో నల్లగా... బలిష్టంగా ఉన్న కొంత మంది వ్యక్తులు హయగ్రీవం ఇంటికి డైరెక్ట్‌గా వచ్చేరు..."నీ సైట్ అమ్మేయ్..." అన్నారు.

"నేను యిల్లు కట్టుకోవాలి... అమ్మను..." అన్నాడు హయగ్రీవం...

"మంచిగా డబ్బు తీస్కుని.. మరోచోట కట్టుకో భాయ్... నీ వెనకనున్న స్థలంమాది... నీవు అమ్మక పోతే... మాకు 'వే' ఉండదు..."

"నేను అమ్మనుగాక అమ్మను... మీరెంత డబ్బు యిచ్చినా సరే అమ్మను..." సీరియస్‌గానే చెప్పాడు హయగ్రీవం.

"పోనీలే నీఖర్మ... ఎట్టాగుందో..." వెళ్ళిపోయారా రౌడీలు...

భయంతో మర్నాడే సైటు దగ్గరకెళ్ళి చూసుకు న్నాడు... హయగ్రీవం... వెనకనున్న సైటుతో కలిపి

## జార్జి బెర్నార్డ్‌షా

సుప్రసిద్ధ ఇంగ్లీషు నాటకకర్త అయిన షా 26జూన్ 1856న జన్మించారు. ఫిగ్మాలియన్, ఆర్మ్స్ అండ్ ద మ్యాన్, సీజర్ అండ్ క్లియోపాత్రా, ది ఆపిల్ కార్ట్ మొదలగు 50 నాటకాలు వ్రాశారు. ఫిగ్మాలియన్ అనే నాటకం 'మై ఫెయిర్ లేడీ' అన్న పేరుతో సినిమాగా తీశారు. షా తన నాటకాలలో రాజకీయాలను, సామాజిక రుగ్మతలను హాస్య, వ్యంగ్య శైలిలో విమ ర్శించారు. ప్రపంచవ్యాప్తంగా పేరు గడించిన ఈయన నాటకాలు సుప్రసిద్ధమైనవి. 1925లో నోబెల్ బహుమతి పొందారు.

మరీ గోడ కట్టేసి ఉంది..... గొల్లు మన్నాడు హయగ్రీవం... గొడవ పెట్టుకుందామని వాళ్ళ ఎడ్రస్ కనుక్కొని మరీ వెళ్ళాడు హయగ్రీవం.

''నువ్వే కదాభాయ్ఁ... మాకు స్థలం అమ్మివేసినవ్.... ఇదిగో డాక్యుమెంట్....'' చూపించారు... అది హయగ్రీవం వాళ్ళ పేరున నాల్గు రోజులక్రితమే రిజష్ట్రేషన్ చేసినట్లున్న డాక్యుమెంట్!....

హయగ్రీవం-రిజిష్ట్రేషన్ చెయ్యకుండానే... డాక్యుమెంట్ ఎలా వచ్చిందో, అర్థంకాక... కోర్టుకి వెళ్ళాడు. దాని పర్యవసానమే.. భూముల క్రయ విక్రయాల సందర్భంలో అమ్మినవారు, కొన్నవారు-ఫొటోలు తప్పని సరిగా అతికించాలనే గవర్నమెంట్ నిబంధన!... భారతదేశంలో చాలామందికి ఈ నిబంధన హయగ్రీవం వలనే వచ్చిందనే విషయం తెలీదు.

★★★

పట్టువదలని విక్రమార్కుడే అయ్యాడు హయగ్రీవం..

ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా సరే...."సాహసమే నా ఊపిరి" అంటూ నాలుగడుగులు ముందుకే వేశాడు.... "స్థలం కొనాలి....యిల్లు కట్టాలి" అనే కోరిక అతనిలో చావలేదు.

ఒక ప్రక్క ఇంటికి అద్దె కట్టాల్సి వస్తోందనే బాధ.....మరో ప్రక్క అదే సొమ్ము.....లోను ఇ.యమ్.ఐ.గా చెల్లించేస్తే.....ఇల్లూ స్వంతమవుతుంది....అప్పు తీరిపోతుంది... అద్దెకూడా చెల్లించనక్కర్లేదనేది హయగ్రీవం మస్తిష్కంలో మెదులుతున్న ఆలోచన.... తమ కుటుంబాన్ని నమ్మకమైన ఓ వ్యక్తి వచ్చి.... "మంచి స్థలం.... క్లియర్ టైటిల్.... ఏ గొడవచ్చినా నాదీ పూచీ..."అని నమ్మ బలికితే..మరో ఆలోచన లేకుండా... పి.ఎఫ్ లోనుకి ఎప్లయ్ చేసేసి సైటు కొనే శాడు.....

ఎందుకైనా మంచిదని సైటు చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టేద్దా మని నిర్ణయించు కొన్నాడు. అప్పుడే జరిగింది మరో ఊహించని సంఘటన..''నా స్థలంలో కాంపౌండ్ వాల్ కట్టటాన్కి నువ్వెవడివిబే అని నలుగురు వచ్చారు....వాళ్ళంతా ఆ స్థలం తమదే అంటే తమదే అన్నారు.... అంతటితో ఊర్కో కుండా డాక్యు మెంట్స్ కూడ చూపించారు.....ఒకే స్థలాన్ని ఒకే వ్యక్తి ఐదుసార్లు ఐదుగురికి అమ్మేశాడనే విషయం అర్థం కావటాన్కి హయగ్రీ వానికి అట్టే సమయం పట్టలేదు..... కొన్న ఆ పాండవులైదు గురిలో హయగ్రీవం ఒకడు. వరుసగా జరిగిన ఈ గొలుసు సంఘటనల తర్వాత హయ గ్రీవంలో చాలా మార్పు వచ్చింది.... ఏ నిర్ణయం తీసుకున్నా ఆచి....తూచి తీసుకోవాలనే గట్టి నిర్ణయం తీసుకొన్నాడు....

నగరంలో ప్రముఖ లాయర్ కృష్ణదాసు వద్ద కెళ్ళాడు.... తన బాధల్ని వెళ్లగక్కుకున్నాడు...భార్య సుబ్బలక్ష్మి విధించిన డెడ్‌లైన్ గురించి కూడా చెప్పాడు....

"..........అందువలన సారూ.....మీరే స్థలం చూడండి లేదంటే మీరే అన్ని విధాల ఒకే అంటేనే ఏ స్థలమైనా చూస్తాను..... అన్ని రకాలుగా ఏ ప్రాబ్లమూ లేని.... ఏగొడవలూలేని....క్లియర్ టైటిల్ ఉన్నటువంటి స్థలాన్ని మీరే చూసి...ఒకే చేస్తే కొనేస్తా.... ఆ దరిమలా లోను కూడా

## పి. టి. ఉష

కేరళ లోని పయోలి గ్రామంలో 27జూలై 1964న జన్మించింది. ఈ పరుగుల రాణి 1984లో లాస్ ఏంజల్స్‌లో జరిగిన ఒలింపిక్స్ 400 మీటర్ల హర్డిల్స్‌లో నాలుగోస్థానంలో నిలిచింది. 1983లో కువైట్‌లో జరిగిన ఎ.టి.యఫ్. మీట్‌లో 200, 400 మీటర్ల పరుగులో రజత పతకాలను సాధించింది. 1985లో జకర్తాలో జరిగిన పరుగుపందాలలో మొత్తం ఐదు స్వర్ణపతకాలను కైవసం చేసుకుంది. "పయోలి ఎక్స్‌ప్రెస్‌గా" పేరుపొందిన ఉష అర్జున, పద్మశ్రీ, అవార్డులను అందుకుంది. 1986లో బెస్ట్ ఆసియన్ ఫిమేల్ అథ్లెట్‌గా ఆదిదాన్ గోల్డెన్ షూ బహూకరింపబడింది. గోల్డెన్‌గర్ల్ పేరుతో ఆమె ఆత్మకథ బహుప్రాచుర్యాన్ని పొందింది.

యిప్పించేస్తే...యిల్లు కూడా కట్టేసుకుంటా.... సైటు చూడటం దగ్గర్నుండీ...లోను సొమ్ము వచ్చే వరకూ బాధ్యత మాదే....ఇవి మీ
చేతులు కాదు....కాళ్ళనుకోండి
నన్నీ యిబ్బందుల్నుండి గట్టెక్కించి...సాయం చేయండి...." నాన్‌స్టాప్‌గా బ్రతిమలాడిన హయగ్రీవాన్ని చూసి.... లాయరూ....స్టేట్ బ్యాంక్ లోను ఎడ్వయిజర్ అయిన కృష్ణదాస్‌కు జాలి కలిగింది....

"సరే.....లేవయ్యా....నీకు సైటు, లోను యిప్పించే బాధ్యత నాది....నేను చెప్పిన డాక్యు మెంట్స్ ఉన్న ఏ సైటుకైనా హౌసింగ్‌లోను యిప్పిస్తా ఆ డాక్యు మెంట్స్ ఏమిటంటే...ముందు స్థలం కొన్న డాక్యు మెంట్...దాని ముందున్న లింక్ డాక్యుమెంట్....అలా యిరవై సంవత్సరాల ముందు వరకూ లింక్ డాక్యుమెంట్,... శిస్తు రశీదులు, ఇ.సి., వేల్యుయేషన్ సర్టిఫికెట్ యివన్నీ ఉంటే....సైటుకు కళ్ళు మూస్కుని మరీ లోన్ యిప్పించే యొచ్చు....." కృష్ణదాస్ మాటలు హయగ్రీవం ఆనందం తో డాన్స్ చేసేలా... గెంతులేసేలా చేశాయి....

పట్టరాని సంతోషంతో పది నిముషాల్లోనే...పది

**ప్రేమ్‌చంద్**

31జూలై 1880న కాశీకి సమీపాన ఒక గ్రామంలో ప్రముఖ హిందీ రచయిత ప్రేమ్‌చంద్ జన్మించారు. వాస్తవిక సామాజిక జీవన చిత్రాలను తన రచనల్లో ప్రస్ఫుటంగా వర్ణించారు. అక్టోబర్ 1936లో లక్నోలో జరిగిన అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం మొదటి మహాసభకు అధ్యక్షత వహించారు. నిర్మల, రంగభూమి, గబన్, గోదాన్, ప్రేమాశ్రమ్, ప్రతిజ్ఞ మొదలైన నవలలు పలు కథలు, అనేక సాహిత్య వ్యాసాలు ఈయన కలం నుండి జాలువారాయి. ఈయన రచనలు భారతీయ భాషలలోనే గాక చైనా, జర్మనీ, ఫ్రెంచి భాషల్లోకి అనువదించబడ్డాయి. 8 అక్టోబర్ 1936న ఈయన మరణించారు.

కిలో మీటర్ల దూరంలో ఉన్న ఇంటికి చేరిపోయాడు... ఆనందం అర్ణవమై కడుపు ఉప్పొంగింది... ఆరోజు నుండే మరలా సైటు వేటలో పడ్డాడు., హయగ్రీవం!...
సైటు బాగుంటే....డాక్యుమెంట్స్ సరిగ్గా ఉండటం లేదు..... డాక్యుమెంట్స్ పర్‌ఫెక్ట్‌గా ఉంటే సైటు ట్రిపీజీయమ్ షేపులోనో, త్రిభుజాకారంగానో ఉంటోంది...అన్నీ బాగుంటే ఆ ఇంటికి వెళ్ళటాన్కి మూడడుగుల వెడల్పు దారి మాత్రమే ఉంటోంది.... స్థలం చూస్తే ఎప్రూవల్ లేకుండా ఉంటోంది.... ఏచిన్న విషయంలో రిస్క్ తీసుకుందామను కున్నా...ఘనమైన అతని గతం...త్సునామీ హెచ్చరి కలు జారీ చేస్తోంది.... ఒక ప్రక్క సుబ్బలక్ష్మి డెడ్ లైన్....మరోప్రక్క తేలని హౌస్ లోను హయగ్రీవంకి పిచ్చెత్తి పోతోంది....
ఓ శుభోదయాన.... హయగ్రీవాన్ని మరోసారి ఆనందంతో ముంచేంతటి ఉపద్రవం లాంటి వార్త.... ఓ ప్రముఖ దిన పత్రికలో అచ్చుయింది.ఆ పత్రికలోని రియల్ ఎస్టేట్ పేజీ.... కొట్టొచ్చి నట్లుగా క్రొత్త చీర కట్టిన క్రొత్త వధువులా అందంగా ముస్తాబై ఉంది
...గబగబా చదివాడు...వెంటనే ఫోన్ నెంబర్ నోట్ చేసి...డయల్ చేశాడు.... ఎంగేజ్.... మరలా చేశాడు.... ఎంగేజ్.... గంట తర్వాత...యింకా ఎంగేజ్... ఇక లాభం లేదని...డైరెక్ట్‌గా ఆ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌కే వెళ్ళి పోయాడు.... చిరంజీవి క్రొత్త సినిమా రిలీజ్ రోజున ఉన్నంత క్యూ ఉంది..... హయగ్రీవంకి భలే ఆనందంగా ఉంది.... ఇంత మంచి లే అవుట్ కాబట్టే..ఇంత జనం ఉన్నారని... ఇక తన కల నెరవేరే రోజు దగ్గర పడిందని ఆశలు చిగురిం చాయి...సుబ్బలక్ష్మి కోరిక తీర్చే యొచ్చుననే ధీమా కలిగింది.....

కరెక్ట్‌గా హయగ్రీవానికి ముందు ఐదుగురి వరకూ వచ్చేక..."మా లే అవుట్‌లో సైటు లన్నీ అయిపోయాయి... సారీ" అని ఆఫీస్ క్లోజ్ చేశాడు..., ఆ ఆఫీస్ క్లర్క్.

హయగ్రీవానికి బాధ కలిగింది.... పట్టు వదలక...మన బాధల్ని మనమే మన సంతోషాలు గా మార్చుకోవాలని...వాళ్ళని రిక్వెస్ట్ చేశాడు... కుదరదన్నారు...రేటు ఎక్కువ యిస్తానన్నాడు... ల్లేదు

అన్నారు.... ఆత్మహత్య చేస్కుంటానన్నాడు...తమ సంస్థకు మంచి క్రేజ్ వస్తుంది కదాని...అయినా యివ్వలేం అన్నారు.... కావాలంటే పెట్రోలు ఫ్రీగా యిస్తామన్నారు...హయగ్రీవం అవమానంతో నిజంగానే ఆత్మాహుతి దాడి చేయటానికి ఉపక్రమించాడు.... ఎందుకనో ఆ రియల్ ఎస్టేట్ సంస్థవాళ్ళే...వెనక్కి తగ్గి "సైటు యిస్తాం.... రెండ్రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసేస్కోవాలి" అన్నారు. వికసించిన ముఖంతో...నరే నన్నాడు హయగ్రీవం....

హయగ్రీవాన్ని లాయర్ తీసుకురమ్మన్న డాక్యుమెంట్స్ అన్నీ వాళ్ళ దగ్గర సిద్ధంగా ఉన్నాయ్.... ఆశ్చర్యంతో....వాటినందుకుని హయగ్రీవం.....లాయరు కృష్ణదాసుగారి దగ్గరకువెళ్ళి పోయాడు..."మార్వలెస్...యింత త్వరగా...సైటు సెలక్ట్ చేసుకోవడం....డాక్యుమెంట్స్ రడీగా ఉంచు కోవటము నా సర్వీస్‌లో చూడలేదు.... యిప్పుడే "హౌసింగ్ లోన్" కి రికమెండ్ చేస్తాను... "అన్ని పేపర్లను స్క్రూటినీ చేసి...క్లియర్ చేసిచ్చేశాడు లాయర్ కృష్ణదాస్...

★★★

సుబ్బలక్ష్మి యిచ్చిన డెడ్‌లైన్‌కి నాలుగు నెలలముందే గృహనిర్మాణం పూర్తి చేసినందుకు...తెల్లవారే తియ్యటి ముద్దును భార్యనుండి అందుకొన్నాడు హయగ్రీవం...కాంప్లిమెంట్‌గా!...గృహప్రవేశం...సత్య నారాయణమూర్తి వ్రతం...విందు భోజనం ఘనంగా ఏర్పాట్లు చేశాడు.

బంధువులు, స్నేహితులు, ఆఫీస్ స్టాఫ్ గిఫ్టులతో ఇంట్లో అడుగు పెడుతుంటే.... కనుల పండుగగా ఉంది హయగ్రీవానికి!.... క్షణక్షణం ఆనంద పారవశ్యంతో ఉబ్బి తబ్బిబ్బవుతున్నాడు....

మూడు రోజులూ.......మూడు నిముషాల్లా గడిచి పోయాయి..... మర్నాడు ఉదయం....ప్రక్కన కూర్చొన్న భార్యతో కబుర్లు చెప్తూ.... సిగరెట్ పఫ్‌తో......హాయిని పొందుతున్న వేళ...మరో సంఘటన జరిగింది.... ఆ లే అవుట్‌లో తొలిసారిగా కట్టిన ...ఏకైక యిల్లు హయగ్రీవానిదే...సరిగ్గా అక్కడికే పొక్లయిన్, డంపర్లతో ...పదిమంది వ్యక్తులు రావటం చూసి అదిరిపడి లేచాడు.... "ప్రభుత్వ భూమిలో మీరు ఇల్లు కట్టారు....మీరు రిజిస్ట్రేషన్‌కి వాడిన సర్వే నెంబరు వేరు...మీరు ఏక్చువల్‌గా యిల్లు కట్టిన స్థలం మాత్రము ప్రభుత్వ బంజరు భూమి...సామాన్లు తీసేసుకోండి...లేదంటే యిల్లు కూల్చినపుడు సామాన్లు పాడవుతాయి. గుండె అదిరి...అక్కడే కుప్పకూలి పోయాడు... హయగ్రీవం..! హయగ్రీవం పడిపోయినా ...జాలి కలగక....కోపంతో అతని వైపే కళ్ళెర్ర చేసి చూస్తోంది సుబ్బలక్ష్మి. ★





శ్రీ సారథి పెయింట్స్

✆ 2432344 33-21-7, ఆంధ్రబ్యాంకు దగ్గర

ఏలూరు రోడ్డు, సీతారాంపురం, విజయవాడ - 4.